నీటిపారుదల పెండింగ్ పనుల అంచనా వ్యయం

వెంటనే ప్రతిపాదించాలి

- ఉత్తరాంధ్ర సుజల స్రవంతికి అవసరమయ్యే భూసేకరణ వేగవంతం చేయాలి
- నీటిపారుదల శాఖను సమీక్షించిన కలెక్టర్ ఎస్ రామసుందర్ రెడ్డి

విశాలాంధ్ర-విజయనగరం: ముఖ్యమంత్రి ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టు పై ప్రత్యేక దృష్టి పెట్టారని అందువల్ల ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టు కు అవసరమగు భూసేకరణ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్ రాంసుందర్ రెడ్డి అన్నారు. అందుకు గాను జిల్లా లో 50 కోట్లు నిధులు ఉన్నాయని మొత్తం ప్రాజెక్ట్ కు గాను భూసేకరణకు అవసరమగు నిధులు కొరకు ప్రభుత్వానికి నివేదించడానికి సమగ్ర నివేదిక నిర్దీత ఫార్మాట్ లో అందించాలని నీటిపారుదల అధికారులను ఆదేశించారు. జిల్లాలో నీటిపారుదల రంగం లో చేపట్టిన తోటపల్లి, నారాయణపురం, తారకరామ తీర్థసాగర్, మడ్డువలస, తాటిపూడి, అంధ్ర ప్రాజెక్ట్ లపై జిల్లా కలెక్టర్ రాంసుందర్ రెడ్డి నీటిపారుదల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో చీఫ్ ఇంజనీర్ /తోటపల్లి ప్రాజెక్టు ఇంచార్జ్ సూపరింటెండెంట్ ఇంజనీర్ స్వర్ణకుమార్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా నీటిపారుదల ప్రాజెక్ట్ ల స్థితిగతులను, పురోగతిని కలెక్టర్ కు వివరించారు.

ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తోటపల్లి ప్రాజెక్ట్ లో గజపతినగరం బ్రాంచ్ కెనాల్ కి అవసరమగు భూసేకరణ ఇంకా పూర్తి కాలేదని సత్వరం పూర్తిచేయాలని ఆదేశించారు. ఇకనుండి ప్రాజెక్ట్ వారి సమీక్ష నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. నీటిపారుదల ప్రాజెక్ట్ లకు అనుబంధం గా 759 ఎం ఐ ట్యాంకులు ఉన్నాయని ,జిల్లాలో ఆర్ ఆర్ ఆర్ లో భాగంగా చెరువుల పనులు జరుగుతున్నట్లు, అదేవిధంగా జిల్లాలో నలభై చెక్ డామ్ లు ఉపాధి హామీ పథకం కింద 8.6 కోట్ల అంచనా వ్యయం తో పనులు జరుగుతున్నట్లు అధికారులు కలెక్టర్ కు వివరించారు. ఈ సమావేశం లో నీటిపారుదల శాఖ చీఫ్ ఇంజనీర్ స్వర్ణ కుమార్, ఎస్ ఈ లు ఆర్ అప్పారావు, సుధాకర్ ఈ ఈ లు అప్పలనాయుడు, రమణ పాల్గొన్నారు.

నేర నియంత్రణకు పట్టణంలో ఆకస్మిక వాహన తనిఖీలు

సాయంత్రం 5 నుండి 7 గంటల వరకు వాహనాలను తనిఖీ చేసిన ప్రత్యేక పోలీసు బృందాలు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : జిల్లా ఎస్పి ఏఆర్ దామోదర్ విజయనగరం పట్టణంలో ముందుగా గుర్తించిన 21 ప్రాంతాల్లో సాయంత్రం 5 గంటల నుండి 7 గంటల వరకు ఆకస్మికంగా వాహన తనిఖీలు చేపట్టినట్లుగా జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ తెలిపారు. డిఎస్పీలఆధ్వర్యంలో పట్టణంలో ప్రత్యేకంగా చేపట్టగా, జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ తనిఖీలను స్వయంగా పర్యవేక్షించారు. జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ మాట్లాడుతూ పట్టణంలో నేరాలను నియంత్రించేందుకు, గంజాయి, మద్యం,మాదక ద్రవ్యాల అక్రమ రవాణను అరికట్టేందుకు, రహదారి భద్రత పట్ల ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఆకస్మిక తనిఖీలను చేపట్టామన్నారు. ఈ తరహా తనిఖీలు భవిష్యత్తులో కూడా నిర్వహిస్తామన్నారు. గంజాయి అక్రమ రవాణను నియంత్రించుటయే లక్ష్యంగా చర్యలు చేపట్టామన్నారు. ఈ తనిఖీల్లో వాహన పత్రాలు సక్రమంగా ఉన్నవి, లేనిది గుర్తించి, రికార్డులు సక్రమంగా లేని వాహనాలను సీజ్ చేస్తామన్నారు. అదే విధంగా నిబంధనలకు విరుద్ధంగా సైలెన్సర్లను మార్పులుచేసి, శబ్ద కాలుష్యంకు కారణమవు తున్న వాహనాలను కూడా సీజ్ చేస్తామన్నారు. మైనరు డ్రైవింగు చేసే వాహనదారులకు వారి తల్లిదండ్రులు సమక్షంలో కౌన్సిలింగు నిర్వహించి, మైనర్లుకు వాహనాలు ఇచ్చిన వాహనదారులపై కూడా కేసులు నమోదు చేస్తామని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ తెలిపారు. ఈ వాహన తనిఖీలను పట్టణంలో 21 ప్రాంతాల్లో నిర్వహించామని, ఒక సిఐ, ఒక ఎస్ఐ , 5గురు పోలీసు సిబ్బంది తనిఖీలు చేపట్టే విధంగా చర్యలుచేపట్టామన్నారు.విజయనగరం పట్టణంలో దాసన్నపేట జంక్షను, ఎఫ్.సి.ఐ. గోడౌన్, కొత్తపేట జంక్షను, సౌత్ ఇండియా షాపింగు మాల్ జంక్షను, మూడు లాంతర్లు, కోట జంక్షను, పూల్ బాగ్ జంక్షను, ఐస్ ఫ్యాక్టరీ జంక్షను, బాలాజీ జంక్షను, గంట స్తంభం, పాత బస్టాండు, కన్యకా పరమేశ్వరి టెంపుల్, ఎన్.బి.ఐ. మెయిన్ బ్రాంచ్, సి.ఎం.ఆర్.జంక్షను, రైల్వే స్టేషను, ఆర్టీసి కాంప్లెక్సు, వై రోడ్డు జంక్షను, ఎత్తు బ్రిడ్జి, ఆర్ అండ్‌బి జంక్షను, కలెక్టరాఫీసు జంక్షను , జె.ఎన్.టి.యు. జంక్షన్లో వాహన తనిఖీలు చేపట్టారు. ఈ ప్రాంతాల్లో సిఐల ఆధ్వర్యంలో ఎస్ఐలు, సిబ్బంది వాహన తనిఖీలు చేపట్టగా, ఆయా ప్రాంతాలను విజయనగరం ఇన్చార్జ్ డిఎస్పీ ఆర్.గోవిందరావు, బొబ్బిలి డిఎస్పీజి. భవ్య రెడ్డి, చీపురుపల్లి డిఎస్పీ ఎస్.రాఘవులు పర్యవేక్షించారు. ఈ ఆకస్మిక తనిఖీలను జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ స్వయంగా పర్యవేక్షించి, పట్టణంలో ఎత్తు బ్రిడ్జి, ఆర్టీసి కాంప్లెక్సు, బాలాజీ జంక్షనులో వాహనతనిఖీలు జరుగుతున్న ప్రాంతాలను సందర్శించి, వాహన తనిఖీలు జరుగుతున్న తీరును పరిశీలించారు. ఈ తనిఖీల్లో అదనపు ఎస్పీ పి. సౌమ్యలత, డిఎస్పీలు ఆర్.గోవిందరావు, జి.భవ్య రెడ్డి, ఎస్.రాఘవులు, సిఐలు ఎ.వి.లీలారావు, ఆర్.వి.ఆర్.కే.చౌదరి, టి.శ్రీనివాసరావు, జి.రామకృష్ణ, కే. దుర్గాప్రసాద్, ఎస్.సతీష్‌కుమార్, జి.ఎ.వి. రమణ, కే.నారాయణరావు, హెచ్.ఉపేంద రావు, కే.అశోక్ కుమార్, జి.శంకరరావు, సూరినాయుడు, బి.లక్ష్మణరావు,సి.హెచ్. షణ్ముఖరావు, వి.నారాయణమూర్తి, పలువురు ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

కబ్జా భూమి రెవెన్యూ స్వాధీనం...

విశాలాంధ్ర కథనంపై స్పందించిన అధికారులు

విశాలాంధ్ర-విజయనగరం: జిల్లాలోని జామిమండల కేంద్రంలో కటకం చెరువుకు అనుకుని సర్వే నెం.457/11లో 1.11 ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జాకు గురైందని విశాలాంధ్రలో ప్రచురించిన కథనంపై స్థానిక రెవెన్యూ అధికారులు స్పందిం చారు. ఈమేరకు ఆర్ఐ సృజన, సర్వేయర్ సత్యం, విఆర్‌వో అరుణకుమారి, విఆర్ఎ వి.సత్తిబాబులు ఆక్రమణకు గురైన ప్రదేశానికి వెళ్ళి పరిశీలన చేసారు. ఆక్రమణ జరిగినట్లుగా నిర్ధారణకు వచ్చారు. వెంటనే చెరువు హద్దులను చూసుకుని ప్రభుత్వ స్థలాన్ని సర్వే చేసి గుర్తించారు. ప్రభుత్వ స్థలంలో మామిడి మొక్కలు వేసి మొత్తం స్థలాన్ని ఆక్రమించడం జరిగిందని, సర్వే అనంతరం ప్రభుత్వ స్థలంలో హెచ్చరిక బోర్డును పెట్టడం జరిగిందని రెవెన్యూ అధికారులు తెలిపారు. ఇదిలా ఉండగా గ్రామంలోని ప్రభుత్వ స్థలాలను పలువురు ఆక్రమించడం జరుగుతోంది. ఈవిషయంలో రెవెన్యూ అధికారులు నాన్చుడి వైఖరి అవలంబించడంతో ఆక్రమణ దారులు ధర్జాగా అమ్మకాలు చేసుకుంటున్నారు. ప్రస్తుతం ఆక్రమణకు గురైన స్థలం విలువ మార్కెట్‌లో దాదాపు కోటి పైమాటేనని స్థానికులు చెబుతున్నారు.

అల్లుకున్న నిర్లక్ష్యం..

విశాలాంధ్ర -మెరకముడిదాం: మండలంలో సోమలింగాపురం పంచాయతీ మధుర గ్రామం గొల్లల మర్రివలస రోడ్డు పక్కన ఉన్న విద్యుత్ స్తంభాన్ని పిచ్చిమొక్కలు అల్లుకుపోయాయి. అక్కడ విద్యుత్ దీపంతో పాటు స్తంభం కూడా కనిపించకుండా పోయింది. అటుగా మనుషులు పశువులకు దారి ఉండటంతో ఎవరైనా తీగలకు తగిలితే అంతే. విద్యుత్ శాఖ అధికారులు స్పందించి స్తంభం పై ఉన్న అల్లుకున్న తీగలను తొలగించాలని స్థానికులు కోరుతున్నారు. అలాగే సోమలింగాపురం సబ్ స్టేషన్ పరిధిలో పవర్ కట్ చేయడం వలన పిల్లలు ముసలి వాళ్లు నానా ఇబ్బందులకు గురవుతున్నారు.

మున్సిపల్ సిబ్బంది బ్యాంకు ఖాతా లను తెరవాలి

నగర పాలక కమిషనర్ పల్లి నల్లనయ్య



విశాలాంధ్ర -విజయనగరం: నగరపాలక సంస్థ సిబ్బంది అందరూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం యాక్సిస్ బ్యాంక్ ఖాతాలను తెరుచుకోవాలని కమిషనర్ పల్లి నల్లనయ్య స్పష్టం చేశారు. పారిశుధ్య కార్మికులు యాక్సిస్ బ్యాంకు ఖాతాలు తెరవడంలో లోపభూయిష్టమైన ఇబ్బందులు ఉన్నాయని తెలియజేస్తూ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ప్రతినిధులు గురువారం కమిషనర్ పల్లి నల్లనయ్య ను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ వారికి స్పష్టమైన హామీని ఇచ్చారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం యాక్సిస్ బ్యాంకులో ఖాతాలు తెరుచుకోవాలని ఆ తర్వాత విధి విధానాలు స్పష్టం అవుతా యని తెలిపారు. ప్రస్తుతానికి అందరూ ఖాతాలను తెరుచుకోవాలని, ఈ విషయంలో ఎటువంటి అపోహలు ఉండరాదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఎస్ రంగరాజు, కామేష్ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి పాఠశాల క్రీడా పోటీలు

విశాలాంధ్ర-భోగాపురం: మండల స్థాయి పాఠశాల క్రీడా పోటీలు భోగాపురం ఉన్నత పాఠశాలలో నేటి నుంచి ప్రారంభం కానున్నాయని మండల విద్యా శాఖాధికారి ఎం. రమణ మూర్తి తెలిపారు. ఈ క్రీడా పోటీల్లో అండర్ 14 అండర్ 17 వయస్సు గల బాలురు, బాలికల కు వాలీబాల్ , ఖో ఖో, కబడ్డీ, బ్యాడ్మింటన్, చెస్ విభాగాల్లో క్రీడా అంశాలలో పోటీలు నిర్వహిస్తామన్నారు. మండల పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు ఈ క్రీడా పోటీలలో పాల్గొనవలసిందిగా అయన కోరారు. మండల స్థాయిలో గెలుపొందిన క్రీడాకారులు డివిజనల్ స్థాయి పోటీలకు, అక్కడ విజేతలు జిల్లా స్థాయి టోర్నమెంట్‌లకు ఎంపిక అవుతారని తెలిపారు.

సేవ్ ది గర్ల్ చైల్డ్ అవగాహన

జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిణి డా.జీవన్ రాణి

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: అంతర్జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా సేవ్ ది గర్ల్స్ చైల్డ్ అవగాహన కార్యక్రమం లో భాగంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారిణి డా. ఎస్. జీవన్ రాణి గారు మాట్లాడుతూ, ఆడపిల్లల భ్రూణహత్యలు, లైంగిక హింస, లింగ వివక్షతకు అడ్డుకట్ట వేయడానికి గ్రామ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.బేటీ బచావో-బేటీ పడావో నినాదాన్ని ఆచరణలో పెట్టి బాలికలకు సమాన హక్కులు, విద్యా అవకాశాలు కల్పించాలన్నారు. స్త్రీలపై హింస, బాల్య వివాహాలు నివారించేందుకు చట్టాలపై అవగాహన కల్పించాలని, ఆశా, ఏఎన్ఎం, ఎం ఎల్ హెచ్ పి లు గ్రామస్థాయిలో చైతన్యం పెంచాలని ఆదేశించారు

విద్యుత్‌కు అంతరాయం

విశాలాంధ్ర-గరివిడి: మండల పరిధిలోని 33/11 కేవీ గరివిడి సబ్‌స్టేషన్లో నిర్వహణ పనుల నిమిత్తం 17-09-2025 (శుక్రవారం) నాడు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడనున్నది.ఈ నిర్వహణ సమయంలో కోడూరు, కొండపాలెం, రామేశ్వర కాలనీ, వినాయక కాలనీ, గర్భం రోడ్డు, పాత గరివిడి, బంగారమ్మ కాలనీ, ఇందిరమ్మ కాలనీ, గడ్డపువలస, తాటి గూడ, రేగటి, లవిడాం, విజయరాంపురం, దేవుని కనపాక, పెద్ద బంటుపల్లి, రౌతుపేట, ఇంటిపేట, జగన్నాథపురం ప్రాంతాలకు విద్యుత్ సరఫరా నిలిచిపోతుందని అధికారులు పి.త్రినాథరావు తెలిపారు.

ఆరోగ్యవంతమైన మహిళ.. శక్తివంతమైన పునాది..

ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి

విశాలాంధ్ర -లక్కవరపుకోట: ఆరోగ్యవంతమైన మహిళా శక్తివంతమైన కుటుంబానికి బలమైన పునాది అని తల్లిపాలే బిడ్డకు శ్రేష్టమని, తల్లిపాలు బిడ్డకు అమృతంతో సమానమనీ వ్యాధి నిరోధక శక్తి పెరిగి ఆరోగ్యవంతంగా పిల్లలు ఎదుగుతారని ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి అన్నారు. గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మహిళా అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 8వ పౌష్టికాహార పక్షోత్సవం నక ముఖ్యఅతిథిగా ఆమె పాల్గొని మాట్లాడుతూ ఈ కార్యక్రమము 100 రోజుల సంరక్షణ పై శ్రద్ధ వహించట గర్భిణీలు తీసుకోవలసిన ఆహార అలవాట్లు బాలింతలకు వివరించారు. బాల్య దశ సంరక్షణ , విద్య, శిశు, చిన్నపిల్లల ఆహారపు అలవాట్లు స్థానికనికి మద్దతు గ్రామీణ శక్తి మార్గం, పోషణకు బలమైన పునాది వంటి ప్రధాని అంశాలపై అవగాహన కల్పించడం జరిగింది, అప్పుడే పుట్టిన బిడ్డకు అర్ధగంటలోపు ముర్రుపాలు పట్టించాలి అలాగే ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని రెండు సంవత్సరాల వరకు తల్లితో పాటు బిడ్డకు అదనపు ఆహారం ఇవ్వాలని తెలిపారు. తల్లి గర్భం దాల్చినప్పటి నుంచి బిడ్డ సంరక్షణ చూసుకోవాలి అన్నారు. గర్భిణీల కొరకు ఏర్పాటు చేసిన సామూహిక సీమంత కార్యక్రమం నిర్వహించారు ప్రభుత్వము ఇలాంటి కార్యక్రమాలు చేయడం సంతోషకరమని అన్నారు. ప్రతి ఒక్కరూ రక్తహీనత పై అవగాహన తెచ్చుకోవాలని శరీరంలో ఐరన్,, వంటిమీద జాగ్రత్త వహించాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కే పార్వతీ, ఎంపీడీవో ఎస్ అప్పారావు, ఐ సి డి ఎస్ సిడిపివో ఆర్ ఉమాదేవి, వెలుగు ఏపిఎం జి సింహాచలం, డాక్టర్ బి అనిల్ కుమార్, హెచ్ డి టి రమేష్, అంగన్వాడి సూపర్వైజర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పలు అభివృద్ధి పనులు శంకుస్థాప కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ శరత్ బాబు

విశాలాంధ్ర-బొబ్బిలి : పట్టణంలో పలు వార్డుల్లో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే బేబి నాయన ఆదేశాలతో గురువారం మున్సిపల్ చైర్మన్ శరత్ బాబు శంకుస్థాపన చేశారు. 17 వార్డు కౌన్సిలర్ బి. శ్రీదేవి దంపతులు, ఆ వార్డు పెద్దలు మరియు 18 వ వార్డు కౌన్సిలర్ బి. దమయంతి దంపతులు, ఆ వార్డు పెద్దలు అందరూ కలిసి సదరు అభివృద్ధి పనులకు శంకుస్థాపనకు హాజరైన మున్సిపల్ చైర్మన్ రాంబార్కి శరత్‌బాబు కి దుశ్శాలువాలతో సత్కరించి స్వాగతం పలికారు. 8వ వార్డు -రత్నాలు నగర్ యందు బలిజిపేట మెయిన్ రోడ్డు నుండి వై. రంగారావు ఇంటి వరకు సీసీ డ్రైన్ మరియు కల్వర్ట్ నిర్మాణం చేయుటకుఅంచనా వ్యయం ఐదు లక్షలు(జనరల్ ఫండ్ నిధులు)8 వ వార్డు హెచ్డిపిపి పైప్ లైన్ రాజులు సందు వద్ద వేయుటకుఅంచనా వ్యయం 1.50 లక్షలు(జనరల్ ఫండ్ నిధులు) 15 వార్డు లో బొప్పడాపు వీధి యందు జోగా అప్పారావు ఇంటి నుండి మహాత్మా గాంధీ విగ్రహం వరకు బిసి రోడ్డు నిర్మాణం చేయుటకు అంచనా వ్యయం 4.45 లక్షలు 15వ ఆర్థిక సంఘ నిధులు, 17 వార్డు లో గౌడు వీధి యందు గంగి అప్పలకొండ ఇంటి నుండి జమ్మి సుశీల ఇంటి వరకు డ్రైన్ నిర్మాణం చేయుటకుఅంచనా వ్యయం మూడు లక్షలు 15వ ఆర్థిక సంఘం నిధులతో 18 వార్డు : డాక్టర్ అప్పారావు ఇంటి నుండి జంగాల శివాలయం వరకు సిసి డ్రైన్ నిర్మాణం చేయుటకు,అంచనా వ్యయం 4.95 లక్షలు (సాధారణ నిధులు)తో శంకుస్థాపన చేశారు. పట్టణ అభివృద్ధికి గురువారం శంఖుస్థాపన చేసిన పనులను వేగంగా పూర్తి చేయాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులకు మరియు సంబంధిత కాంట్రాక్టర్లు వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ లాలం రామలక్ష్మి , డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కిరణ్ కుమార్ ,మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్స్ ఏఎస్ కోటేశ్వరరావు , వివిఎస్‌ఎన్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎంప్లాయీస్ గ్రీవెన్స్ : కలెక్టర్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : ఈ నెల 17వ తేదీ శుక్రవారం ఉద్యోగుల కోసం ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కలెక్టరేట్ ఆడిటోరియంలో ఉదయం 10.30 గంటలకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమం లో వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొంటారని తెలిపారు. ఉద్యోగులు తమ సమస్యలపై ఈ గ్రీవెన్స్‌లో ధరఖాస్తులను అందజేయవచ్చునని తెలిపారు. అలాగే గత నెలలో జరిగిన ఎంప్లాయిస్ గ్రీవెన్స్లో వినతి పత్రాలను అందజేసిన ఉద్యోగులు సైతం నేడు జరిగే గ్రీవెన్స్ కు హాజరై, తమ అర్జీపై అధికారులు తీసుకున్న చర్యలను సైతం తెలుసుకోవచ్చునని సూచించారు. ఈ గ్రీవెన్స్ కి జిల్లా అధికారులంతా సకాలంలో హాజరు కావాలని ఈ సందర్భంగా కలెక్టర్ ఆదేశించారు.

జిందాల్ నిర్వాసితుల ఫిర్యాదులపై విచారణ

హాజరు కాని జిందాల్ ప్రతినిధులు

విశాలాంధ్ర-శృంగవరపుకోట: జిందాల్ యాజమాన్యం కంపెనీ పేరుతో భూములు తీసుకుని ,పలు హామీలు ఇచ్చి మోసం చేసింది అంటూ, తమకి న్యాయం చేయాలి అని నిర్వాసితులు గ్రీవెన్స్ లో ఫిర్యాదులు చేసిన విషయం తెలిసినదే. ఈ విషయం మీద రెవెన్యూ అధికారులు రైతుల తో మరియు జిందాల్ ప్రతినిధులతో కలిసి విచారణ చేపట్టాల్సి ఉంది.ఈ నెల 8 వ తారీఖు ను మరియు 14 వ తారీఖు ను సంయుక్తం గా సర్వే నిర్వహించుట కొరకు హాజరు కావాల్సింది గా జిందాల్ యాజమాన్యం కి నోటీసులు జారీ చేసినా హాజరు కాలేదని తహసీల్దార్ తెలియజేశారు అని గ్రామస్తులు తెలిపారు. జిందాల్ ప్రతినిధులు హాజరు కాకపోవడం విచిత్రం గా ఉంది, జిందాల్ చేసిన మోసాలు బయటపడతాయి అని విచారణకు హాజరు కావడం లేదు అన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. జిందాల్ యాజమాన్యం హాజరు కాకపోవడం తో తహసీల్దార్ నేరుగా రైతుల ను కలిసి విచారణ జరిపారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ భూముల మీద కి వచ్చి సర్వే చేసి తమ భూములు తమకి ఇప్పించవలసినది గా తహసీల్దార్ కోరారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి, ఇద్దరికి గాయాలు

విశాలాంధ్ర -గుర్ల : మండ లంలో పల్లిగండ్రేడు తెట్టింగి గ్రామాల పొలాల మధ్య రోడ్డు ప్రమా దంలో పెనుబర్తి గ్రామానికి చెందిన అచ్యుతరావు45 సంవత్సరాలు మృతి చెందాడు. మరో ఇద్దరికి తీవ్ర గాయాలు అయ్యాయి. గురువారం మధ్యాహ్నం దేవుని కనపాక గ్రామం నుంచి బైక్ మీద తన సొంత గ్రామం పెనుబర్తి. వస్తుండగా ఈ ప్రమాదం సంభవించింది.. ముగ్గురు ఒకే బండి మీద వస్తూ అదుపుతప్పి రోడ్డు ప్రక్క పొలాల్లో ఉన్న విద్యుత్ స్తంభాన్ని గట్టిగా ఢీకొట్టడంతో ఈ ప్రమాదం సంభవించింది. బైక్ నడుపుతున్న అచ్యుతరావు అక్కడికక్కడే మృతి చెందాడు. గునిడి నారాయణరావు కు తీవ్ర గాయాలు కాగా కాలు విరిగింది. మరొకరు తాడేల కృష్ణకు తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదం జరిగిన ఇద్దరిని విజయనగరు ప్రభుత్వ ఆసుపత్రికి 108 ద్వారా తరలించారు. మృతి చెందిన అచ్యుతురావు శవాన్ని చీపురుపల్లి ఆస్పత్రికి పోస్టుమార్టం నికి తరలించారు. మృతుడు అచ్యుతరావు కి భార్య పోలప్ప పిల్లలు తరుణ్ వసంత ఉన్నారు. వారు నిరుపేద కుటుంబానికి చెందినవారు.గుర్ల పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణకు శ్రీకారం

విశాలాంధ్ర-దత్తిరాజేరు: మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు గజపతినగరం నియోజక వర్గంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగం గా గజపతినగరం మాజీ ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య మరియు శాసనమండలి సభ్యులు వైస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి, గజపతి నగరం, ఎచ్చెర్ల, నియోజకవర్గాల పరిశీలకులు డాక్టర్ పివివి సూర్యనారాయణ రాజు (సురేష్ బాబు) పార్టీ కార్యకర్తలతో, గురువారం మండలస్థాయి సమావేశం ఏర్పాటుచేసి ఇంచార్జులను ప్రకటించారు. అనంతరం ప్రతీ ఇంటికి వెళ్లి వైద్య కళాశాలను ప్రయివేటుపరం చేయడంవల్ల పేద ప్రజలకు జరిగే నష్టాన్ని వివరిస్తూ సంతకాలను సేకరించారు.పేదలకు విద్య, ఉచిత వైద్యం అందించాలనే లక్ష్యంతో, విద్యార్థులకు మాజీ ముఖ్య మంత్రి వైయస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రారంభించిన 17 ప్రభుత్వ మెడికల్ కళాశాల లను కూటమి ప్రభుత్వం ప్రైవేటీ కరించే ప్రయత్నాలను వైసీపీ బలంగా వ్యతిరేకిస్తోందని తెలియజేసారు. ప్రజల ఆరోగ్యం-విద్యను కాపాడే ఈ పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.దత్తిరాజేరు గ్రామానికి చెందిన పువ్వల శ్రీనివాసరావుతో పాటు 10 కుటుంబాలు వైసీపీలో చేరారు వారికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎంపీపీ గేదెల సింహాద్రి అప్పలనాయుడు, జడ్పీటీసీ రౌతు రాజేశ్వరి, ఎంపీటీసీ మంత్రి అప్పలనాయుడు, మండల పార్టీ అధ్యక్షులు రాపాక కృష్ణార్జున, మహాదేవ్ ఫణీంద్ర, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జరిగే

బస్సు జాతా ను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఈనెల 22వ తేదీ నుంచి నవంబర్ 12 వరకు జరుగు బస్సు యాత్ర జయప్రదం చేయాలని కోరుతూ పలు కళాశాలలో వాల్ పోస్టర్లు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి పి. గౌరీ శంకర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జిల్లాలో ప్రభుత్వ విద్య అందని ద్రాక్షలా మారిపోయిందని జిల్లాలో ప్రధాన మండలాలు నియోజకవర్గ కేంద్రాల్లోనే ప్రభుత్వ జూనియర్ ,డిగ్రీ ,పాలిటెక్నికల్ ప్రభుత్వ ఐటిఐ లేక విద్యార్థుల ప్రైవేట్ కళాశాలలో చదువుకుని వేల రూపాయలు చెల్లిస్తున్నారని విజయనగరం కేంద్రంలో ఎన్నో పోరాటలు చేసి సాధించుకున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు ఇంతవరకు సొంత భవనం లేకపోవడం పాలకుల నిర్లక్ష్యదారునికి నిదర్శనమని చెప్పారు బీసీ ఎస్సీ ఎస్టీ వసతి గృహాల్లో మెరుగైన సదుపాయాల లేక మౌలిక వస్తులేక పేద విద్యార్థులు ఉన్నత విద్యకు దూరం అవుతూ గ్రామీణ ప్రాంతంలో నిరక్షరాస్యత పెరుగుతుందని పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయకపోవడం వలన డిగ్రీలు, పీజీలు ఇంజనీరింగ్ పూర్తిచేసిన విద్యార్థులకు ఇంతవరకు సర్టిఫికెట్స్ రాక నరకయాతన అనుభవిస్తున్నారని తెలియజేశారు. విద్యారంగంలో నెలకొన్న సమస్యలు అన్నింటి పైన విద్యార్థులను చైతన్య పరుస్తూ ఏఐఎస్ఎఫ్ బస్సు యాత్ర ఈనెల 24 న విజయనగరంకు చేరుకుంటుందని విద్యార్థులందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ పట్టణ కార్యదర్శి ఏ.సుమన్, చరణ్ బాబు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రెండే శ్లాబులు..అన్ని వర్గాలకు లాభాలు

- కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి
- రవాణాశాఖ ఆధ్వర్యంలో జీఎస్టి అవగాహనా ర్యాలీ

విశాలాంధ్ర-విజయనగరం రూరల్: జీఎస్టీ శ్లాబులను రెండుకు తగ్గించడం వల్ల అన్ని వర్గాలకూ ప్రయోజనం చేకూరు తుందని జిల్లా కలెక్టర్ ఎస్.రాం సుందర్ రెడ్డి అన్నారు. దీనివల్ల ఏటా సుమారు

రూ.8వేల కోట్ల పన్ను ఆదా అవుతుందని చెప్పారు. సూపర్ జీఎస్టీ..సూపర్ సేవింగ్స్ ప్రచార కార్యక్రమంలో భాగంగా.. ప్రాంతీయ రవాణాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ వాహన ర్యాలీని కలెక్టరేట్ వద్ద గురువారం జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ ర్యాలీ కలెక్టరేట్ నుంచి ఆర్ అండ్ బి జంక్షన్, సంతకాల వంతెన, ఆర్టిసి కాంప్లెక్స్ మీదుగా బాలాజీ జంక్షన్ వరకు జరిగింది. మోటార్ సైకిల్ నుంచి కార్లు, వ్యాన్లు, ట్రాక్టర్ల వరకు అన్ని రకాల వాహనాలు ఈ ర్యాలీలో పాల్గొన్నాయి. ర్యాలీలో ప్ల కార్డులను ప్రదర్శించి, జీఎస్టి 2.0పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జీఎస్టిని నాలుగు నుంచి రెండు శ్లాబులకే కుదించి, సుమారు 99 శాతం వస్తువులను 5 శాతం శ్లాబులోకి చేర్చడం వల్ల పన్నులు భారీగా తగ్గుతాయని చెప్పారు. ముడిసరుకుపై కూడా పన్నులు తగ్గడం వల్ల ఆయా వస్తువుల ధరలకు కూడా గణనీయంగా తగ్గుతాయని అన్నారు. దీనివల్ల సామాన్య, మధ్యతరగతి ప్రజలకు భారీ ఊరట లభిస్తుందని పేర్కొన్నారు. ఆరోగ్య బీమా, మందుల ధరలు కూడా భారీగా తగ్గుతాయని చెప్పారు. తగ్గిన జీఎస్టీ లాభాలను ప్రజలకు తెలియజెప్పేందుకు జిల్లా అంతటా విస్తృతంగా ప్రచార కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్.సేధు మాధవన్, డిఆర్‌ఓ ఎస్.శ్రీనివాసమూర్తి, జెడ్‌పి సిఈఓ బివి సత్యనారాయణ, జీఎస్టి జాయింట్ కమిషనర్ నిర్మలాజ్యోతి, ఉప రవాణాధికారి డి.మణికుమార్, ప్రభుత్వ సంగీత కళాశాల ప్రిన్సిపాల్ ఎం.నాగలక్ష్మి, ఆర్టీవో విమల, సీనియర్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు దుర్గాప్రసాద్, మురళీకృష్ణ, రవిశంకర ప్రసాద్, శివరాంగోపాల్, పలువురు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు, ఆ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

డాక్యుమెంట్ పోయినది

నేను పోలమరశెట్టి యుగంధర్ s/o నరసింగరావు(లేటు). నా డాక్యుమెంట్ నెంబర్ 9982/2007 గల డాక్యుమెంట్స్ ఆటోలో వెళ్తుండగా మార్గమధ్యలో missing అయి పోయినవి. ఎంత వెతికినా దొరకలేదు. ఎవరికైనా దొరికితే దయచేసి క్రింది ఈ ఫోన్ నెంబర్లకు సంప్రదించవలెను .7842066773, 9949579941.

సైన్స్ సెమినార్ నిర్వహణ

విశాలాంధ్ర-మెరకముడిదాం: మండల వనరులు కేంద్రంలో మండల స్థాయి సైన్స్ సెమినార్ను మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎం.ఈ.ఓ. లు విద్యార్థులు ను ఉద్దేశించి మాట్లాడుతూ భవిష్యత్ తరాలకు మేలైన సాంకేతికతను అందించే శాస్త్రవేత్తలుగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కాంపింటేషన్ లో మొదటి బహుమతి ఎం. దుర్గా ప్రసాద్ గర్భాం ఏపీ మోడల్ , ద్వితీయ బహుమతి ఏ. ఝకీషితా 8వ తరగతి జడ్పీహెచ్ఎస్ బైరిపురం విద్యార్థులు గెలిపొందారు. రేపు ఈ విజేతలు విజయనగరం కంపిటేషన్ లో పాల్గొంటారు. ఈకార్యక్రమంలో యు.పి.,జిల్లా పరిషత్, ఉన్నత పాఠశాలలు,ఏపీ మోడల్,కేజీబీవీ పాఠశాలలు ఉ ధ్యాయులు, విద్యార్థులు ,క్లష్టర్ రిసోర్స్ టీచర్స్ సి ఆర్ పి ఎంఆర్ఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

సిపిఆర్ పై అవగాహన ... ఓ ప్రాణానికి రక్షణ...

విశాలాంధ్ర -విజయనగరంటౌన్: తోటివారి ప్రాణం కాపాడటానికి వైద్యుడే కానక్కర లేదనీ, కొద్దిపాటి అవగాహన,కొంచెం శిక్షణ వుంటే ప్రతీ పౌరుడూ ప్రాణం నిలవగలడని ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ , ప్రముఖ వైద్యులు డాక్టర్ డివిజిశంకరరావు అన్నారు. విజయనగరంపట్టణంలో కామాక్షినగర్ పార్క్ లో కార్డియాక్ అరెస్ట్, తక్షణ సహాయం పై ఆయన ప్రజలకు అవగాహన కలిగించారు. గుండె, ఊపిరి ఆగిపోయిన క్షణాల్లో అందించే ప్రాథమిక అత్యవసరప్రక్రియ (పల్మనరీ రిససిటేషన్)ను ప్రయోగికంగా తెలిపి అవగాహన కలిగించారు.ప్రస్తుత సామాజిక పరిస్థితులలో ప్రతి నిత్యం ఎంతోమంది హార్ట్ అటాక్ కు గురై మరణిస్తున్నారనీ, అటువంటివారిలో సిపిఆర్ ఆందకపోవడం మృతి చెందిన వారూ వుండవచ్చన్నారు.ఈ నేపథ్యంలో సిపిఆర్ పై అందరూ అవగాహన కలిగి వుండడం, అవసరమైన సందర్భంలో దానిని వినియోగించుకోవడం వల్ల ఒక నిండు ప్రాణాన్ని నిలుపుకోవచ్చన్నారు.

రిజిస్ట్రేషన్ లేకుండా పంట ఉత్పత్తుల కొనుగోళ్లు...

-కోట్ల రూపాయల్లో వ్యాపారుల మోసం

విశాలాంధ్ర-మెరకముడిదాం: మండలంలో దళారులు, వ్యాపారులు, చట్టపరమైన నిబంధనలు పాటించకుండా పంట ఉత్పత్తులను కొనుగోలు చేస్తున్నారు. రైతులకు రసీదులు ఇవ్వటం లేదు. ఏటా కోట్లాది రూపాయలు ఎగవేతకు పాల్పడుతున్నారు. సాగుదారుల కష్టం అక్రమాల పాలవుతుంది. సెస్ ఆదాయం కోల్పోతుంది. అక్రమాలు అరికట్టాల్సిన మార్కెటింగ్ శాఖ నిర్లక్ష్యం వ్యవహరిస్తుంది. రైతుల వరి మొక్కజొన్న వేరుశెనగ కూరగాయలు సాగు చేస్తున్నారు. ఏఎంసీ పరిధిలో ఏటా సెస్ ఆదాయం కోట్లకు పైగా వస్తుంది. నిబంధనల ప్రకారం వ్యాపారులు స్థానిక వ్యవసాయం మార్కెట్ కమిటీ వద్ద ట్రేడ్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి. ప్రతి నెల ఏఎంసి కార్యదర్శులు, మార్కెటింగ్ శాఖ అధికారులు పరిశీలిస్తారు. మార్కెట్ సెస్ ఎగవేయకుండా చూడటానికి అవకాశం ఉంటుంది. కనీసం 10 శాతం మంది కూడా ఏఎంసీ కమిటీ వద్ద ట్రేడ్ రిజిస్ట్రేషన్ చేయించటం లేదు. దళారులు వ్యాపారులు మిల్లర్లు రైతుల నుంచి వరి, వేరుశెనగ కాయాలు, శెనగ పలుకులు, మొక్కజొన్న మినుములు, పెసర,కొనుగోలు చేస్తున్నారు. సాగు దారుల నుంచి ఏ పంట ఎన్ని బస్తాలు కొనుగోలు చేశారన్న వివరాలు తో వ్యాపారులు రసీదులు ఇవ్వటం లేదు. గత రెండేళ్లలో రెండు మండలాల్లో రైతుల నుంచి పంట కొనుగోలు చేసిన కొందరు వ్యాపారులు లక్షల్లో పైగా చెల్లించకుండా ఎగవేశారు. వ్యాపారులు తప్పకుండా ట్రేడ్ రిజిస్ట్రేషన్ లైసెన్స్ తీసుకునేలా చర్యలు చేపట్టాలని అలాగే పౌర సరఫరాల అధికారులతో కలిసి సెస్ ఆదాయానికి గండి పడకుండా తగు చర్యలు చేపడతారని పలువురు కోరుతున్నారు.

ట్రస్ట్ ఆధ్వర్యంలోసామాజిక సేవా కార్యక్రమం నిర్వహణ

విశాలాంధ్ర-గరివిడి: మండలంలోని తోండ్రంగి గ్రామపంచాయతీలో రిలీఫ్ రిస్క్ అండ్ రీస్టోర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని 40 మంది పేద స్త్రీలకు చీరలు, వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు.ఆర్థికంగా వెనకబడిన ప్రజలను ఆదుకోవాలనే సదుద్దేశంతో ఈ ట్రస్టను ఏర్పాటు చేశామని ట్రస్ట్ చైర్మన్ ఎస్. శ్యామ్ సన్ తెలిపారు. వైస్ చైర్మన్ ఎస్. సైమన్, కోశాధికారి యస్. రామలక్ష్మి కార్యక్రమాన్ని సమన్వయపరిచారు. ఈ సందర్భంగా ట్రస్ట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ సురేష్, సత్తాల ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొని సహకరించారు.సామాజిక సేవలో భాగంగా ఇటువంటి కార్యక్రమాలు కొనసాగిస్తామని నిర్వాహకులు తెలిపారు.

ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ పై బ్రౌజర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: జే ఎన్ టీ యు జి వి వైస్-చాన్సలర్ ప్రొఫెసర్ వి.వి. సుబ్బారావుఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ పై రెండు వారాల ప్రభుత్వ అధికారుల శిక్షణా కార్యక్రమం బ్రోషర్ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని జేఎన్టియు-జీవీ, నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ చెన్నై, మరియు కౌన్సిల్ ఫర్ స్కిల్స్ అండ్ కంపిటెన్సీస్ సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి. ఈ శిక్షణా కార్యక్రమం భారత ప్రభుత్వ ఎలక్ట్రానిక్స్, సమాచార సాంకేతిక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న ఫ్యూచర్ స్కిల్స్ ఉపక్రమంలో భాగంగా జరుగుతోంది. ఈ కార్యక్రమం అక్టోబర్ 27 నుండి నవంబర్ 7 వరకు ఆన్‌లైన్ , ఆఫ్‌లైన్ పద్ధతుల్లో నిర్వహించబడనుంది. ఈ శిక్షణా కార్యక్రమం ద్వారా ప్రభుత్వ అధికారులకు ఎల్ ఓ టి వ్యవస్థల సాంకేతిక, నిర్వహణ మరియు ప్రాజెక్ట్ ప్రణాళిక అంశాలపై అవగాహన కల్పించడం ప్రధాన ఉద్దేశ్యం. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జి. జయ సుమ , ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఆర్. రాజేశ్వరరావు, విశ్వవిద్యాలయ డైరెక్టర్లుప్రొఫెసర్ జి. స్వామినాయుడు ,ప్రొఫెసర్ కె.సి.బి.రావు ప్రొఫెసర్ కలేశా వలి పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో కన్వీనర్ డాక్టర్ టి.ఎస్.ఎన్. మూర్తి , కోఆర్డినేటర్ డబ్ల్యూ. అనిల్ ఈ శిక్షణా కార్యక్రమం యొక్క లక్ష్యాలు, కోర్సు నిర్మాణం షెడ్యూల్ వివరించారు. ఈ సందర్భంగా వైస్-చాన్సలర్ ప్రొఫెసర్ వి.వి. సుబ్బారావు మాట్లాడుతూ డిజిటల్ గవర్నెన్స్ మరియు పబ్లిక్ సర్వీసుల్లో ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ సాంకేతికత యొక్క ప్రాముఖ్యతను ప్రస్తావించి, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా ప్రభుత్వ అధికారులను నిరంతరం నైపుణ్యవంతులుగా తీర్చిదిద్దడం అత్యవసరమని పేర్కొన్నారు.

అట్టాహాసంగా నిర్వహించిన పౌష్టిక వారోత్సవాలు

విశాలాంధ్ర-గుర్ల:గర్భిణీలు బాలింతలు మంచి ఆహారం తీసుకుంటే ఆరోగ్యకరమైన కుటుంబం ఏర్పడుతుందని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ్ మల్లిక నాయుడు అన్నారు. గురువారం గుర్ల మండల పరిషత్ కార్యాలయం వద్ద గరివిడి, గుర్ల మండలాలు చెందిన అంగన్వాడీ కార్యకర్తలతో పౌష్టిక వారోత్సవ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమం ఎంతో ఘనంగా నిర్వహించారు ముందుగా స్టాల్స్ ని ఏర్పాటు చేశారు వాటిని అందరూ పరిశీలించారు వాడిని చూసి ముచ్చటించారు ఆహారపు అలవాట్లను మార్చుకోవాలన్నారు మంచి ఆహారం మంచి ఆలోచనలు ఇస్తుందన్నారు అదేవిధంగా జ్యోతి ప్రజలను చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా గర్భిణీలను ఘనంగా శ్రీమంతలు నిర్వహించారు సుమారు పదిమంది వరకు శ్రీమంతాలు చేశారు తరువాత కిషోర్ బాలికలకు అవార్డులు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా రామ్ మల్లిక నాయుడు మాట్లాడుతూ ఆరోగ్యం చాలా ముఖ్యమన్నారు మంచి కుటుంబాలు ఉండాలంటే మంచి ఆహారం తీసుకోవాలన్నారు అదే విధంగా ఎంపీపీ పొట్నూరు ప్రమీల మాట్లాడుతూ అప్పట్లో పెద్దలు తిని ఆహారం చాలా మంచిదన్నారు ఆరోగ్య మించిన ఐశ్వర్యం లేదన్నారు జడ్పిటిసి అప్పలనాయుడు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందించే ప్రతి పథకాన్ని ప్రజలు అందుకోవాలని అన్నారు వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. గత నెల నుంచి ప్రతి గ్రామంలోనూ పౌష్టిక వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని గరివిడి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి ఆరుద్ర అన్నారు. కిషోర్ బాలికలకు రక్తహీనత లేకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు వాటిపై కూడా అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ అధ్యక్షులు రామారావు వైస్ చైర్మన్ దాసరి శివప్రసాద్ రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి. వెన్నెసన్యాసినాయుడు సొసైటీ అధ్యక్షులు కిరణ్ కుమార్ విమల రాణి సిహెచ్ మహేశ్వర రావు పిల్ల అప్పలనాయుడు తోపాటు మండల ఎంపీడీవో రవికుమార్ పిహెచ్సి వైద్యులు వివిధ శాఖల ప్రతినిధులు అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజా ఉద్యమాలకి శ్రీకారం చుట్టండి

- జేపీ ఏ.పి. లోకసత్తా రాష్ట్ర అధ్యక్షుడిగా మరోసారి భీశెట్టి బాబ్జీ

- 6 లక్ష్యాలతో కార్యాచరణ

విశాలాంధ్ర-విజయనగరం రూరల్ : ఎన్నికలు, పక్షపాత రాజకీయాలతో సంబంధం లేకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రజా ప్రయోజనాలే లక్ష్యంగా కలిసివచ్చే ప్రజా సంఘాలతో కలిసి లోక్ సత్తా ప్రజా ఉద్యమాలకి శ్రీకారం చుట్టాలని ప్రజా ఉద్యమాల్లో సీనియర్ నేత భీశెట్టి బాబ్జి కి రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగిస్తున్నట్లు వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ జయప్రకాష్ నారాయణ్ తెలిపారు. గురువారం హైదరాబాద్ జాతీయ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ సీనియర్ నేతలతో సమావేశమై ఎన్నికల వేళ ఎన్నికల రాజకీయాల కోసం మాత్రమే మాట్లాడాలని, ఎన్నికల తరువాత విద్య, ఆరోగ్యం, ఉపాధి, అధికార వికేంద్రీకరణ, పౌర సేవలు, ప్రజల అవసరాలు, చట్టబద్ధ పాలన, వ్యవసాయంలో ఆదాయం, రాజకీయ సంస్కరణలు తదితర అంశాలపై ప్రజలను చైతన్యవంతులను చెయ్యాల్సిన అవసరం ఉందని దానికోసం భీశెట్టి బాబి నాయకత్వం లో రాష్ట్ర వ్యాప్తంగా కలిసొచ్చేవారితో ఉద్యమాలు జరుగుతాయని భావిస్తున్నట్టు తెలిపారు. ప్రజా అవసరాలు గుర్తించి సమస్యలో భాగం కాకుండా, వాటి పరిష్కారంపై దృష్టి సారించి పాలకులపై వత్తిడి తెచ్చే సరికొత్త వ్యవస్థను, కొత్త నాయకత్వాన్ని లోక్ సత్తా తయారు చేస్తుందని, అందుకే ఆరు అంశాలతో లోక్ సత్తాని పునర్నిర్మాణం చేశామని ఆయన అన్నారు. ప్రభుత్వ విధానాలపై హేతుబద్ధంగా చర్చను చేపట్టడం అత్యవసరమని, అందుకు కార్యాచరణను భీశెట్టి బాబ్జి తయారు చేస్తారని జయప్రకాష్ నారాయణ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ లోక్ సత్తా లక్ష్యాలను వివరించే గోడ పత్రికను విడుదల చేసారు, ఈ సమావేశంలో సీనియర్ నాయకుడు వంచాది రాంబాబు, సాయి రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

కార్మికులు ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలి

- పి కే ఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు తమటాల అప్పలనాయుడు, సత్యం



విశాలాంధ్ర-బొబ్బిలి : కార్మిక వర్గం తమ రక్తాన్ని చిందించి ఎన్నో పోరాటాలు చేసి చికాగో కార్మిక వర్గ మృతివీరుల స్ఫూర్తితో కార్మిక హక్కులు సాధించుకున్నారు దేశంలో రాష్ట్రంలో కార్మికులు తమ హక్కుల కోసం నిరంతరం పాలకవర్గాలతో పోరాటాలు చేస్తేనే ఉన్నారు కార్మిక చట్టాలు అమలు చేయకుండా నిరంతరం కార్మికుల అణిచివేతకు గురిచేస్తూ కార్మికుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని ఆరోపించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలపై ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని, ఉచిత బస్సుతో రోడ్డున పడ్డ ఆటో కార్మికులకు నెలకు 5000 రూపాయలు చొప్పున వేతనం మంజూరు చేయాలని, మోటార్ కార్మికులకు ఆటో కార్మికులకు ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, వివిధ పరిశ్రమల పనిచేస్తున్న మహిళా కార్మికులకు మౌలిక సౌకర్యాలు కల్పించాలని, కనీస వేతనాలు అమలు చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ప్రగతిశీల కార్మిక సమాఖ్య జిల్లా అధ్యక్ష కార్యదర్శులు తమటాలు అప్పలనాయుడు, రాయితీ సత్యం పిలుపునిచ్చారు.కేంద్రంలో మతోన్మాద బిజెపి ప్రభుత్వం రెండోసారి అధికారంలోకి వచ్చి కార్మిక చట్టాలు సవర్ణ పేరుతో 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్ లగా విభజించి కార్మిక జీవితాలతో చెలగాటమాడారని ఆరోపించారు. ఎనిమిది గంటల పని దినాన్ని 13 గంటలకు పెంచుతూ కార్మిక జీవితాలతో చెలగాటమాడుతున్నారని తక్షణమే 8 గంటల పని విధానం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం పట్టణం కామ్రేడ్ గంటి ప్రసాదం స్మారక భవనంలో కరపత్రాలను శీల కార్మిక సమైక్య అధ్యక్ష కార్యదర్శులు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల కార్మిక సమైక్య నాయకులు దాసరి వెంకటరమణ, నల్లి తవిటి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

చెకుముకి సైన్స్ టాలెంట్ పరీక్షను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-బొబ్బిలి : జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఈనెల 18 వ తేదీన నిర్వహిస్తున్న చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ ను జయప్రదం చేయాలని ఉపాధ్యాయులకు, విద్యార్థులకు జన విజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షులు పి.సత్యంనాయుడు విజ్ఞప్తి చేశారు.స్థానిక ఐటిడిఎ బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాల లో చెకుముకి సైన్స్ సంబరాల పోస్టర్లను ఆ పాఠశాల ఉపాధ్యాయిని లతో కలిసి ఆవిష్కరించారు.ప్రతి ఏటా పాఠశాల స్థాయి, మండల స్థాయి ,జిల్లా స్థాయి లో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో జిల్లా లో వేలు సంఖ్య లో విద్యార్థులు పాల్గొంటున్నారని తెలియచేసారు.పాఠశాల స్థాయిలో విజేతలు మండలం స్థాయి కి ,ఆ స్థాయి విజేతలు జిల్లా స్థాయి కి,ఆ స్థాయి విజేతలు రాష్ట్ర స్థాయి లో పాల్గొంటారని తెలియచేసారు.విద్యార్థులంతా శాస్త్రీయ దృక్పథం పెంపొందించే లక్ష్యంతో జరుగుతున్న చెకుముకి సైన్స్ సంబరాల ను వినియోగించుకోవాలని తెలిపారు

మహావీర్ భూముల వ్యవహారంపై చట్ట ప్రకారం వ్యవహరిస్తాం : ఆర్డీవో

విశాలాంధ్ర-బాడంగి: మండలం డొంకినవలస ఎత్తికాన సమీప ఉన్న మహావీర్ భూముల వ్యవహారంపై చట్ట ప్రకారంగా వ్యవహరిస్తామని ఆర్డీవో రామ్మోహన్ రావు తెలిపారు. డొంకిన వలస సచివాలయంలో రైతులు ఇచ్చిన ఫిర్యాదు తో గురువారం రైతులతో సమావేశాన్ని నిర్వహించారు .రైతులు యొక్క అభిప్రాయాలను రాతపూర్వక అందివ్వాలని ఆయన సూచించారు. ప్రతి విషయాన్ని వివరంగా పరిశీలిస్తామన్నారు. రైతుల యొక్క అభిప్రాయం మేరకే ఇక్కడకు వచ్చి వారి అభిప్రాయాలను తెలుసు కుంటున్నామని అన్నారు. ఈ సందర్భంగా మహావీర్ భూములు యొక్క పూర్తి వివరాలను రైతులు ఆర్డీవోకు వివరించారు తమకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారని చెప్పడంతో భూములను మహావీర్ కంపెనీకి విక్రయించమని అన్నారు. సుదీర్ఘ కాలం అయినప్పటికీ కంపెనీ ఎటువంటి నిర్మాణం పనులు చేపట్టినందున ఆ భూములను తమకు అప్పగించాలని వారు ఆర్డీవోకి రాతపూర్వక తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ వరప్రసాద్, డిటి రమేష్ తో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు

17న సి ఆర్ పి లకు శిక్షణ

విశాలాంధ్ర-శృంగవరపుకోట: ఈ నెల 17వ తేదీన ఎస్ కోట మరియు కొత్తవలస మండలాల నుంచి ఎంపిక చేసిన సి ఆర్ పి లకు పట్టణంలోని గ్రామ శివారు అరకు రోడ్డులో గల చెత్త శుద్ధి కేంద్రం వద్ద తడి చెత్త పొడి చెత్త వేరు చేయడం మీద శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఎంపిక చేసిన వారందరూ తప్పనిసరిగా హాజరు కావాలని ఈవో పి ఆర్ లక్ష్మి గురువారం తెలియజేశారు.

జిల్లా సైన్స్ సెమినార్‌కు ఇద్దరు విద్యార్థుల ఎంపిక

విశాలాంధ్ర-చీపురుపల్లి:చీపురుపల్లి మండల విద్యాశాఖ కార్యాలయంలో గురువారం నిర్వహించిన మండల స్థాయి సైన్స్ సెమినార్ పోటీలలో చీపురుపల్లి బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన జి ఆదిత్య వర్ధన్, వి తనిష్కలు ఎంపికయ్యారు. మండలంలోని పలు ఉన్నత పాఠశాల విద్యార్థులు ఈ సెమినార్ లో పాల్గొన్నప్పటికీ వీరిద్దరు మాత్రమే టాపర్లుగా నిలవడంతో జిల్లా స్థాయి పోటీలకు వీరిని ఎంపిక చేశారు. ఈ మేరకు ఈనెల 27న జిల్లాస్థాయిలో జరగనున్న సైన్స్ సెమినార్ పోటీలలో వీరు పాల్గొనున్నట్లు మండల విద్యాశాఖ అధికారులు బూసి నాయుడు, విజయ్ కుమార్ లు వివరించారు. మండల స్థాయిలో జరిగిన సైన్స్ సెమినార్ పోటీలకు న్యాయ నిర్ణయాత్రగా గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ లెక్చరర్ ఎస్ వెంకటలక్ష్మి, జడ్పీహెచ్ స్కూల్ పాలవలస ఉపాధ్యాయులు రామకృష్ణ లు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు ఎంఆర్సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఐసిడిఎస్ సిబ్బంది కి వివిధ పోటీలు నిర్వహణ

విశాలాంధ్ర-బొబ్బిలి: ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిణి జాగాన విజయలక్ష్మి ఆధ్వర్యంలో మండల పట్టణ పరిధిలో అంగన్వడి కేంద్రాల్లో కార్యకర్తలు ఆయాలు చేపట్టిన పోషణ్ మహా అవగాహన కార్యక్రమం కు చిన్నారులు తల్లిదండ్రుల నుండి విషేష్ స్పందన లభించింది. పోషణ్ మహా అవగాహన కార్యక్రమాలు గురువారంతో ముగింపు చేపట్టారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిణి జాగాన విజయలక్ష్మి ప్రాజెక్టు కార్యాలయంలో సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి అంగన్వాడీ టీచర్స్ కు ఆటలు. పాటలు. క్విజ్ పోటీలు నిర్వహించారు .అనంతరం ప్రతిజ్ఞ చేయించి మ్యూజికల్ చైర్ పోటీలో ప్రథమ స్థానం బి నిర్మల. ద్వితీస్తాను జ్యోతి సాధించగా,క్విజ్ పోటీల్లో ప్రథమ స్థానం పద్మ. ద్వితీయ స్థానం అరుణ సాధించారు. పాటల పోటీల్లో ప్రథమ స్థానం ఉమామహేశ్వరీ. ద్వితీస్తానం పద్మావతి లు సాధించారు. ఈకార్యక్రమంలో సూపర్ వైజర్స్ రామాకుమారి. ప్రభావతి. రాజు. శుభలక్ష్మి. పద్మ తదితరులు పాల్గొన్నారు.

సిపిఆర్ కార్యక్రమంపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర -విజయనగరంటౌన్:జేఎన్టీయూ జీవీ ఇంజనీరింగ్ కళాశాల ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో డిపార్ట్మెంట్ ఆఫ్ అనస్తీషియా గవర్నమెంట్ మెడికల్ కాలేజ్ సహకారంతో సి పి ఆర్ కార్యక్రమంపై అవగాహన సదస్సు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జెఎన్టియు జీవి యూనివర్సిటీ రిజిస్టర్ ప్రొఫెసర్ జి. జయ సుమ , ఇంజనీరింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఆర్ రాజేశ్వరరావు పాల్గొన్నారు ఈ సందర్భంగా మనిషి ప్రమాద స్థితిలో ఉన్నప్పుడు సిపిఆర్ ఏ విధంగా ఉపయోగపడుతుందో వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాలలోని అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, కాలేజీ విద్యార్థినీ విద్యార్థులందరూ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన జెఎన్టియు జీవి ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ మణికుమార్, ఎన్ఎస్ఎన్ విభాగం తరఫున ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ ఏ శ్రీనివాసులు, డాక్టర్ బి ధర్మారావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆఫీస్ తరఫున రాజు తదితరులు పాల్గొన్నారు

మహిళలపై లైంగిక వేధింపులకు పాల్పడే వారి భరతం పట్టాలి

- జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : జిల్లాలో వివిధ పోలీసు స్టేషనుల్లో పని చేస్తున్న పోలీసు అధికారులతో జిల్లాపోలీసు కార్యాలయంలో నేర సమీక్షా సమావేశాన్ని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ నిర్వహించి, దర్యాప్తులో ఉన్న గ్రేవ్,నాన్ గ్రేవ్, ఎన్.డి.పి.ఎస్., పోక్సో, అట్రాసిటీ, మిస్సింగు, రోడ్డు ప్రమాద కేసులను, లాంగ్ పెండింగు కేసులనుసమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ మాట్లాడుతూ - మహిళల భద్రతకు ప్రాధాన్యత కల్పించాలని,వారిపై లైంగిక వేధింపులకు పాల్పడే వారిపట్ల చట్ట ప్రకారం కఠిన చర్యలు చేపట్టాలన్నారు. నాన్ బెయిలబుల్ వారంట్లను ఎగ్జిక్యూట్ చేయాలని, ఇందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. దర్యాప్తులో ఉన్న కేసులను సంబంధిత సిఐలు, డిఎస్పీలు తరుచూ సమీక్షించి, దర్యాప్తు అధికారులకు తగిన సూచనలను చేయాలన్నారు. మారుతున్న నేరాలకు అనుగుణంగా పోలీసులు తమ వృత్తి నైపుణ్యాలను మెరుగుపర్చుకోవాలన్నారు. సాంకేతికతను అందిపుచ్చుకొని, స్మార్ట్ పోలీసింగు చేయాలన్నారు. నేరస్థులు, మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడే వారి పట్ల,గంజాయి వ్యాపారులతో కఠినంగా వ్యవహరించాలని, చట్టాలను గౌరవించే వారితో స్నేహపూర్వకంగా వ్యవహరించాలన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాలు క్రింది స్థాయి సిబ్బంది వరకు చేరే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని,విధుల నిర్వహణలో సిబ్బందికి దిశా నిర్దేశం చేయాలన్నారు. ప్రతీ పోలీసు స్టేషనులో చార్జిషీటు మూవ్మెంటు రిజిస్టరు పెట్టాలని, న్యాయస్థానాల్లో దాఖలు చేసే అభియోగ పత్రాల వివరాలను నమోదు చేయాలన్నారు. గ్రేవ్ కేసులను నిర్దిష్టసమయంలోగా దర్యాప్తు పూర్తి చేసి, నిందితులపై అభియోగ పత్రాలు దాఖలు చేయాలన్నారు. బెల్టుషాపుల ద్వారాఅనధికార మద్యం విక్రయాలు లేకుండా చూడాలని, విస్తృతంగా రైడ్స్ చేయాలని అధికారులను ఆదేశించారు.వివిధ కేసుల్లో నిందితులను అరెస్టు చేసే సమయంలో వారితోపాటు ష్యూరిటీ ఇచ్చే వారి గుర్తింపు కార్డులు, చిరునామ,ఫోను నంబర్లు, ఇతర బంధువుల వివరాలను సేకరించాలన్నారు. ప్రార్థనా మందిరాలు, ముఖ్య కూడళ్ళు, విగ్రహాలు వద్దమరిన్ని సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలన్నారు. తాత్కాలిక అనుమతులు (లైసెన్సు) కలిగిన వ్యాపారులను బాణసంచావిక్రయాలకు అనుమతించాలని, ఎటువంటి అగ్ని ప్రమాదాలు జరగకుండా భద్రత ప్రమాణాలు పాటించే విధంగా జాగ్రత్తలు తీసుకొనే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. తాత్కాలిక లైసెన్సు గడువు ముగిసిన తరువాత వ్యాపారులుబాణసంచాను లైసెన్సులు కలిగి, భద్రత ప్రమాణాలు పాటించే గోడౌన్లలోనే భద్రపర్చే విధంగా చర్యలు చేపట్టాలనిఅధికారులను ఆదేశించారు. గ్రామ స్థాయిలో గంజాయి సేవించే వారిని గుర్తించి, వారికి గంజాయిని విక్రయించే వారి వివరాలు రాబట్టి, వారిపై కేసులు నమోదు చేయాలన్నారు. ఆర్గనైజ్ గా జూదాలు, కోడి పందాలు,బెట్టింగులు నిర్వహించే వారిపై ఉక్కుపాదం మోపాలన్నారు. అనుమానస్పద వ్యక్తుల వేలిముద్రలను ఎప్పటికప్పుడుఎం.ఎస్.సి.డి. పరికరాలతో తనిఖీ చేయాలన్నారు. సోషల్ మీడియాలో అవాస్తవాలను పోస్టులు పెట్టే వారిపై కేసులు నమోదు చేయాలన్నారు. పోలీసు స్టేషను ప్రాంగణాలను సుందరంగా, పరిశుభ్రంగా ఉంచాలన్నారు. పోలీసు స్టేషనుకువచ్చే బాధితులతో స్నేహపూర్వకంగా వ్యవహరించాలని, వారి సమస్యలను అడిగి తెలుసుకొని, చర్యలు చేపట్టాలనిఅధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. గంజాయి అక్రమ రవాణను నియంత్రించాలని, మాదక ద్రవ్యాల వలన కలిగే అనర్థాలను ప్రజలకు వివరించేందుకు క్షేత్ర స్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.వివిధ పోలీసు స్టేషన్లలో నమోదై, దర్యాప్తులో ఉన్న ఎస్సీ, ఎస్టీ కేసులు, పోక్సో కేసులు, ఎన్డీపిఎస్, మిస్సింగు, 194 బి.ఎన్.ఎస్.ఎస్. కేసులు, మహిళలపై జరుగుతున్న దాడుల కేసులను, గ్రేవ్, నాన్ గ్రేవ్, ఎన్ఫోర్సుమెంటు కేసులను జిల్లా ఎస్పీ సమీక్షించి, దర్యాప్తు పెండింగులో ఉండుటకుగల కారణాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకొని,దర్యాప్తు పూర్తి చేయుటకు అధికారులకు జిల్లా ఎస్పీ దిశా నిర్దేశం చేసారు. మిస్సింగు వ్యక్తులను ట్రేస్ చేయుటకు ఎగ్జిక్యూట్ చేసేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ నేర సమీక్షా సమావేశంలో అదనపు ఎస్పీ పి. సౌమ్యలత, డిఎస్పీలు ఆర్.గోవిందరావు, జి.భవ్య రెడ్డి,ఎస్.రాఘవులు, పలువురు సీఐలు, వివిధ పోలీసు స్టేషనుల్లో ఎస్ఐలు, ఇతర పోలీసు అధికారులు, సిబ్బందిపాల్గొన్నారు.

స్త్రీ నిధి ఉపయోగాలను తెలియపరిచిన డీజీఎం

విశాలాంధ్ర-మెరకముడిదాం: మండలంలో వెలుగు కార్యాలయంలో గురువారం మహిళా సమైక్య సమావేశంలో మహిళా సంఘాలను ఉద్దేశించి స్త్రీ నిధి డీజీఎం పి. కృష్ణం నాయుడు గ్రామ సంఘాల పుస్తక నిర్వహణ క్రమం తప్పకుండా ప్రతి నెల జరగాలని తీసుకున్న రుణాలతో మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందే దిశగా జీవనోపాదులు నెలకొల్పుకొని.వాటి ద్వారా వచ్చే ఆదాయాన్ని ప్రతి నెలవారి వాయిదాల రూపంలో అప్పుకు జమ చేసుకోవాలని తెలిపిరి స్త్రీ నిధి ద్వారా పొందిన ప్రతి రుణాన్ని సక్రమంగా చెల్లించాలని మరియు స్త్రీ నిధి ద్వారా కలుగు వివిధ ప్రయోజనాలను తెలియజేసిరి. ఏజీఎం చిట్టి బాబు మాట్లాడుతూ నిర్దేశించిన స్త్రీ నిధి లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఏపిఎం రాజశేఖర్, సీసీలు వివోఏ లు ఎస్ ఎన్ మేనేజర్ తదితరులు పాల్గొన్నారు.

ఆహార వృధాను అరికడదాం...

విశాలాంధ్ర - బొబ్బిలి : అన్నాన్ని దైవంగా భావించి ప్రతివారు ఆహార విషయం లో తగిన జాగర్తలు తీసుకుంటూఆహార వృధాను అరికట్టవలసిన భాద్యత ప్రతి ఒక్కరిపై ఉందని కారుణ్య ఫౌండేషన్ చైర్మన్ జె సి రాజు అన్నారు. ప్రపంచ ఆహార భద్రత దినోత్సవ నేపథ్యంలో గురువారం కారుణ్య కార్యాలయం లో గోడ పత్రికల ప్రదర్శన అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కారుణ్య ఫౌండేషన్ చైర్మన్ జేసీ రాజు మాట్లాడుతూ ఎంతో మంది ఆహారం లేక అల్లడిపోతుంటే మరోవైపు అధిక మొత్తంలో ఆహారం చెత్తబుట్ట పాలవుతుందన్నారు. ఆకలి కేకలు లేని ప్రపంచాన్ని నిర్మించాలంటే ఆహార వృధాను అరికట్టేందుకు అందరూ కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు పాఠశాల దశనుండేవిద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. రెస్టారెంట్లలో,హోటళ్లలో,వేడుకల్లో మిగిలిన ఆహారాన్ని సేకరిచిఅవసరమైన వారికి అందించాలన్నారు. స్వచ్ఛంద సంస్థలకు ప్రభుత్వంతోడ్పాటు అందించాలని కోరారు. ఆహారహృదా పై సమాజానికి అవగాహన కల్పించిన్నప్పుడే ప్రయోజనం కలుగుతుందన్నారు.కార్యక్రమంలో కారుణ్య చీఫ్ ట్రస్టీ పి వి ఏ మెర్సీ రాజ్, కార్యదర్శి ప్రవీణ్ కుమార్, సభ్యులు రామ కృష్ణ, అశోక్, చిన్నా రావు, రాజు తదితరులు పాల్గొన్నారు.

అన్నదానానికి జనసేన సర్పంచ్ కోట్ల రఘు విరాళం

విశాలాంధ్ర-భోగాపురం: పూసపాటిరేగ మండలంలోని పేరాపుర గ్రామంలోని శివశక్తి భ్రమరాంబ మల్లికార్జున పీఠంలో జరుగుతున్న అన్నదాన కార్యక్రమం కోసం కొవ్వాడ సర్పంచ్, జనసేన నాయకుడు కోట్ల రఘు గురువారం రూ.20,000 ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "మానవ సేవే మాధవ సేవ. గ్రామ అభివృద్ధితో పాటు ఆధ్యాత్మిక సేవలకు తోడ్పాటు అందించడం నా ధర్మంగా భావిస్తున్నాను. ఇలాంటి పుణ్యకార్యాల్లో భాగమవ్వడం నాకు ఆనందంగా ఉంది. ఆధ్యాత్మికత మనసుకు శాంతినిస్తుంది, సమాజానికి స్ఫూర్తినిస్తుంది" అన్నారు.ఆలయ కమిటీ సభ్యులు కోరాడ మహేష్, గురు స్వామి, పాండ్రంకి బంగారు నాయుడు, వలిరెడ్డి తమ్ముడు తదితరులు పాల్గొన్నారు.

వనంగుడి హుండీల లెక్కింపు

విశాలాంధ్ర-విజయనగరంటౌన్: శ్రీపైడితల్లి అమ్మవారి వనంగుడి కి చెందిన హుండీల లెక్కింపు గురువారం వనంగుడిలో దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించారు. 42 రోజులకు 12,52,606 వచ్చినట్లు దేవస్థానం సహాయ కమీషనరు, కార్యనిర్వాహణాధికారిణి కె.శిరీష తెలిపారు. ఆమె ఆధ్వర్యంలో రామతీర్థం కార్యనిర్వాహణాధికారి వై.శ్రీనివాసరావు, పర్యవేక్షణలో నూతన ధర్మకర్తల మండలి సభ్యులుకె.తామేశ్వరరావు, డి.పద్మావతి,ఎల్.కుమారి, పోలిస్,సేవా భక్తుల సహకారంతో తెరచి లెక్కింపుజరిగినట్లు తెలిపారు. అమ్మవారి పండగలో పాల్గొని విజయవంతం చేసిన భక్తులకీ అభినందనలు తెలుపుతున్నామన్నారు.

ప్రభుత్వం నుండి రావలసిన బకాయిలు వెంటనే విడుదల చేయాలి

ఏపీ జి ఈఏ జిల్లా కార్యదర్శి బి బాలభాస్కర్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : ప్రభుత్వం నుండి రావలసిన బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఏ పి జి ఈ ఏ జిల్లా కార్యదర్శి బలివాడ బాల భాస్కరరావు అన్నారు. రాష్ట్ర అధ్యక్షులు కె.ఆర్ సూర్యనారాయణ రూపొందించినరండి.టీ త్రాగుచు. మాట్లాడుకుందాం. అనే కార్యక్రమం జిల్లాలోనిఅన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో, సచివాలయాలలో నిర్వహిస్తున్నామ న్నారు. చర్చల ద్వారా, ఆడియో, వీడియోల ద్వారా ఉద్యోగులకు వివరి%శీ%చట జరిగిందన్నారు. ప్రభుత్వం నుండి రావాల్సిన బకాయిలను వెంటనే విడుదల చేసేందుకు వెంటనే ప్రయత్నం చేయాలన్నారు. 12వ పి.ఆర్.సి ప్రభుత్వం ఇవ్వడంలో అలసత్వం జరుగుతున్నందున వెంటనే ఐఆర్ ప్రకటించాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొన్నారు.

పోలీసు శాఖకు డ్రోన్ అందజేసిన

మా మహామాయ లిమిటెడ్" కంపెనీ

జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: జిల్లా పోలీస్ శాఖ మరింత సమర్థవంతంగా పనిచేసేందుకు, ప్రముఖ సంస్థ మా మహామాయ లిమిటెడ్ కంపెనీ ఎం.డి. అశోక్ కుమార్ అగర్వాల్ ముందుకు వచ్చి, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం కలిగిన డ్రోన్ను జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ ఐపీఎస్ కు అందజేసారు.జిల్లా ఎస్పీ సమక్షంలో జరిగిన కార్యక్రమంలో, మా మహామాయ లిమిటెడ్' కంపెనీ ప్రతినిధులు డ్రోన్ను అధికారికంగా పోలీసు శాఖకు అందజేశారు. జిల్లా ఎస్పీఎ.ఆర్.దామోదర్, ఐపిఎస్ కంపెనీ ఎం.డి. అశోక్ కుమార్ అగర్వాల్ ని శాలువాతో సత్కరించారు.జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్, ఐపిఎస్ మాట్లాడుతూ డ్రోన్ను నేరాల నియంత్రణ, ట్రాఫిక్ మానిటరింగ్, పండుగలు, ఉత్సవాలు, ఊరేగింపులు, బందోబుస్తులలోవిస్తృతంగాఉపయోగిస్తున్నామని, సాంకేతికతను ఉపయోగించి ప్రజల భద్రతను మరింతగా బలోపేతం చేయడానికి ఇది ఒక ముఖ్యమైన ముందడుగు అని తెలిపారు. "మా మహామాయ లిమిటెడ్" కంపెనీ చేసిన ఈ సహకారం అభినందనీయం అని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ అన్నారు.మా మహామాయ లిమిటెడ్" కంపెనీ ఎం.డి. అశోక్ కుమార్ అగర్వాల్ మాట్లాడుతూ – 'సామాజిక బాధ్యతలో భాగంగా పోలీసు శాఖకు డ్రోన్ అందజేయడం గర్వంగా భావిస్తున్నామని, భవిష్యత్తులో ఈ తరహాలో మరింత సహకరించేందుకు సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. ఈ డ్రోను నేరాల నియంత్రణ, ట్రాఫిక్ మానిటరింగ్, విపత్తుల సమయంలో గగన వీక్షణ వంటి అనేక రకాల చర్యల్లో ఉపయోగపడనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ పి. సౌమ్యలత, విజయనగరం డిఎస్పీ ఆర్.గోవిందరావు, ఎస్.కోట రూరల్ సిఐ ఎల్.అప్పలనాయుడు, ఎస్బీ సిఐఎ.వి.లీలారావు మరియు ఇతర పోలీసు అధికారులు, సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

బాయ్స్ , గర్ల్స్ హాస్టల్ అకస్మకంగా సందర్శించిన జిల్లా న్యాయ సేవ అధికారి

విశాలాంధ్ర-విజయనగరం,కంటోన్మెంట్ : జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.బబిత ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి ఏ.కృష్ణ ప్రసాద్ గురువారం దానన్నపేట, రాజీవ్ నగర్ కాలనీలో ఉన్న ప్రభుత్వ వెనుకబడిన బాలుర వసతిగృహం, బీసీ వెల్ఫేర్ కాలేజ్ గర్ల్స్ హాస్టల్స్ లను ఆకస్మికంగా తనిఖీ చేసారు. రెండు వసతి గృహాలలో ఉన్న అన్ని రూములను వాటిలో ఉన్న బెడ్లను పరిశీలించారు.డైనింగ్ హాల్ను వంట గదులను, స్టోర్ రూమ్లను పరిశీలించారు.వంటగదులు ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. పిల్లలకు అందుతున్న మెనూ గురించి వివరాలు అడిగి తెలునుకున్నారు. మరుగుదొడ్లను వాటిని ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని హెచ్చరించారు. విద్యార్థులతో వారికి మెనూ ప్రకారము భోజనం అందిస్తున్నారా లేదా అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. దానన్నపేట హాస్టల్లో మధ్యాహ్న భోజనాన్ని రుచి చూశారు. పప్పు దినుసులు బియ్యము నాణ్యమైనవి విద్యార్థులకు అందించాలని తెలిపారు.

గల్లంతైన సోమరాజు మృతి పై రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ప్రగాఢ సంతాపం

విశాలాంధ్ర-విజయనగరం: గంట్యాడ మండలం చంద్రంపేట గడ్డ వద్ద గల్లంతైన విజ్ఞపు సోమరాజు మృతి పట్ల రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తన ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలిపారు. అకాల వర్షాల నేపథ్యంలో విజయనగరం నుంచి బొడ్డవర వెళ్లే మార్గంలోని చంద్రంపేట కాజ్ వేని దాటే ప్రయత్నంలో రెండురోజుల క్రితం ఆర్ వసంత గ్రామానికి చెందిన విజ్ఞపు సోమరాజు గల్లంతైన విషయం తెలిసిందే. ఆయన మృతదేహం నేడు గాలింపు బృందాలు కనుగొన్న విషయం తెలిసిందే. ప్రస్తుతం విదేశీ పర్యటనలో ఉన్న మంత్రి శ్రీనివాస్ ఈ సంఘటన జరిగిన నేపథ్యాన్ని,బాధితుడి కుటుంబ వివరాలు గ్రామస్థులకు ఫోన్ చేసి అడిగి తెలుసుకున్నారు. ఈ సంఘటన జరగటం బాధాకరమని ఈ సందర్భంగా మంత్రి అన్నారు. సోమరాజు కుటుంబ సభ్యులకు తాము అండగా ఉంటామని ప్రభుత్వం తరపున అందాల్సిన సహాయ సహకారాలు అందిస్తామని మంత్రి ఈ సందర్భంగా తెలియజేశారు.